నండూరి వెంకట సుబ్బారావు

# పొరపాటు



"ఏమిటోయ్ ఘన వీధి చివర రెండంతస్తుల మేడ పక్కన తెల్లడాబాలో హడావిడిగా ఉంది. ఏడుపులూ గట్రా వినపడుతున్నాయి. ఎవరికన్నా ఏమైనా అయ్యిందేమిటీ? ఇంతకీ ఆ ఇల్లు ఎవరిదీ?" భార్య తెచ్చిన మంచి నీళ్ల గ్లాసు అందుకుంటూ అడిగాడు కండక్టరు వెంకట్రావు. అపుడే డ్యూటీ దిగి వస్తున్న అతని మొహంలో అలసట కన్నా ఆసక్తే ఎక్కువ కనబడింది.

"ఎవరో ఇంజనీరు గారట. కష్టపడి పైక
చ్చిన బాపతని మొన్నేదో మాటల సం
ర్భంగా పక్కింటి పిన్నిగారు చెప్పారు."
ఖాళీగ్లాసు అందుకుంటూ చెప్పింది భార
రాజ్యలక్ష్మి.

"మనం ఈవీధిలోకొచ్చి వారం రోజుల
కూడా కాలేదు. అపుడే చాలా వివరాల
సేకరించావే! ఎంతయినా ఆడవాళ్లు ఆ
వాళ్లే." యూనిఫాం విప్పుతూ అన్నాడ
వెంకట్రావు.

"మీరు మరీ చోద్యం. చెప్పకపోతే అమ
త్రం ఇరుగూపొరుగూ గురించితెలుసుకో
పోతే ఎలా? అంటారు. చెపితేనేమో ఇలా."
లుంగీ అందిస్తూ రుసరుసలాడింది రాజ్య
లక్ష్మి.

"ఈ మాత్రం దానికే అలా మొహం
ముడుచుకోకోయ్" వంటిట్లో టీ నీళ్లు పె
స్తున్న ఆమె వెనక్కు చేరాడు వెంకట్రావు
'అసలింతకీ ఏం జరిగిందేమిటీ?'

"చెప్తాను గానీ ముందుఇక్కడ నుంచ
పదండి. ఎపుడూ ఊళ్లో విషయాల మీద
ధ్యాసే. నా పెళ్లయిన పదేళ్లుగా చూస్త
న్నాను, ఒక్కసారయినా ఇంటికి రాగానే
ఏమైనా ఉత్తరాలొచ్చాయా? పిల్లలేరీ అ
గాని అడిగిన పాపాన బోయారా?" అతని
వెనకే ముందు గదిలోకొస్తూ అంది రాజ్య
లక్ష్మి.

"సర్లె సర్లే. అలాగంటేనే కోపమొచ్చేది
ఇపుడు మీకేం తక్కువ చేశానని. స
ఇపుడు అడుగుతున్నా ఏమైనా ఉత్తరాల
చ్చాయా? పిల్లలేరీ?" ముక్తాయించాడుక
ర్చీలో కూర్చొంటూ "ఇపుడైనా చెప్తావా?"
అన్నాడు వెంకట్రావు.

"చాల్లెండి బడాయి. మహా అడగ
చ్చారు. ఆదివారంనాడు ఉత్తరాలొచ్చా
యాని, ఊరికెళ్లిన పిల్లలు ఏమయ్యారని"
అంటూ అతనికెదురుగా గోడకానుకొని చ
కిల పడింది. "ఆయింటి వాళ్లమ్మాయి
ఒక్కతే కూతురు,పన్నెండేళ్లది, నిద్రమా
త్రలు మింగిందట."

"ఏమిటీ?, నిద్రమాత్రలు మింగిందా?
కావాలనే? అంటే ఆత్మహత్యా ప్రయత్నమ
న్నమాట. ఏమిటో? ఈకాలం పిల్లలు
ఎపుడు ఏం చేస్తుంటారో తెలియడం లేదు
అసలు వాళ్ల ఆలోచనలూ,పద్ధతులూ
వింతగా అంతు పట్టకుండా ఉన్నాయి.
ఇవాళ బస్సులో ఏం జరిగిందో తెలుసా?"
చెప్పడం మొదలు పెట్టాడు వెంకట్రావు.
అతని వాక్ప్రవాహానికి అడ్డు తగలడం
మంచిది కాదని అనుభవపూర్వకంగా
తెలుసు కనుక మాట్లాడకుండా వినసాగింది
రాజ్యలక్ష్మి.

* * *

ఆదివారం ఉదయం, 7గంటలకు, నవం
బరు నెలాఖరు కావడంతో కొంచెం చలిగా

ఉంది. సీట్లు సగం కూడా నిండలేదు.

‘టికెట్ టికెట్! విసుగ్గా బస్సంతా కలియజూచి ఒక ఖాళీ సీటులో కూల బడ్డాడు కండక్టరు వెంకట్రావు. అతని ముఖంలో అసంతృప్తి స్పష్టంగా తాండవిస్తుంది. “అయినా ఆదివారం నాడు ఈ టైములో ఎవడు నిద్రలేస్తాడులే, నాలాంటి గతిలేనివాడు తప్ప” ఖాళీ సీట్ల వంక చూస్తూ నిట్టూర్చాడు.

ఆదివారం ఉదయమైనా పొద్దున్నే 8గంటల దాకా ముసుగుతన్ని పడుకోవాలనేది వెంకట్రావు చిరకాల వాంఛ. చదువుకునే రోజుల్లో ట్యూషన్ చెప్పించుకొనేందుకూ, నిరుద్యోగపర్వంలో ట్యూషన్ చెప్పేందుకు వెళ్లిరావాల్సి రావడంతో ఆకోరిక తీరలేదు. చచ్చీ చెడీ కండక్టరు ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా హాలిడే డ్యూటీలు, మార్నింగ్ డ్యూటీలు ఎక్కువగా వెంకట్రావునే వరించేవి. అవిలేకపోయినా పాల ప్యాకెట్లూ, పంపునీళ్లూ వగైరా ఫ్యామిలీ పనులు అతని కోరిక పూర్తిగా తీరకుండానే చేశాయి. అందుకే మార్నింగ్ డ్యూటీ, అందులో ఆదివారం మార్నింగ్ డ్యూటీ పడినపుడల్లా ముళ్లమీదున్నట్లు, చీటికిమాటికీ కారాలు మిరియాలు నూరుతూనే ఉంటాడు వెంకట్రావు.

బస్సు పటమట సెంటర్లో ఆగింది. ఎవరో కొందరు మగవాళ్లు వెనకనుండి,ఇద్దరాడపిల్లలు ముందునుండీ ఎక్కారు. ‘టికెట్ టికెట్’ వెనక టికెట్లు పూర్తి చేసుకుని ముందుకు వచ్చాడు వెంకట్రావు. ఆపిల్లలిద్దరికీ పన్నెండేళ్లకు మించి ఉండవు. బొద్దుగా, చురుగ్గా కలవారి పిల్లల్లాగానే ఉన్నారు. వాళ్ల ఫ్రాకులు కొత్తవి కాకపోయినా ఖరీదయినవిగానే కనపడతున్నాయి. వాళ్లదగ్గరున్న ప్లాస్టిక్ బుట్టలో ఏవో కొన్ని పుస్తకాలు, చిన్న లంచ్ బాక్సు, నేప్కిన్ వగైరాలు ఉన్నాయి. ‘పాస్’ అన్నారు వాళ్లు. ‘చూపించండి’ అన్నాడు వెంకట్రావు

ఎటోచూస్తున్న వాళ్లు కాస్తా ఒక్కసారి వెంకట్రావుకేసి చూసారు ఇద్దరూ. అలా అడుగుతాడని ఊహించలేదనుకుంటా, కొంత నెర్వస్ గా కనపడ్డారు. కాళ్లదగ్గర బుట్టతీసి అందులో వెతకసాగారు. పాస్ తీసి రెడీగా పెట్టుకోని వారి నిర్లక్ష్యానికి వెంకట్రావుకి కోపం వచ్చింది, వాళ్ల వంక చికాగ్గా చూసాడు.‘ఈ వయస్సులోనే ఇంత నిర్లక్ష్యమా? చూడ్డానికి తెలివైన వాళ్లలాగానే కనబడుతున్నారు’ వాళ్లని పరిశీలనగా చూస్తూ అనుకొన్నాడు. ఒక నిమిషం తర్వాత వాళ్లలో ఒకమ్మాయి పాస్ తీసి చూపించింది. రెండో పిల్ల ఇంకా వెతుకుతూనే ఉంది.

“ఏం తల్లీ, ఇంకా కనబడలేదా?” వెంకట్రావు గొంతులో అనుమానం పదునుగా తొంగి చూసింది. ఆ అమ్మాయి కంగారుగా తలెత్తి వెంకట్రావు మొహంలోకి చూసింది. కళ్లలో భయం స్పష్టంగా కనపడింది. ‘ఉండాలంకుల్’ ఆపిల్ల గంతులో కొద్దిపాటి వణుకు.

ఆ కంగారుని వెంకట్రావు తప్పుగా అర్థం చేసుకున్నాడు. “పాస్ అవగానే గానుగెద్దులా పాస్ అవక కొంచెం చెక్ చేయండి. ఈమధ్య దొంగ పాసులు ఎక్కువ అవుతున్నాయి.” కొత్త డి.ఎమ్ హెచ్చరిక గుర్తొచ్చింది. పాస్ లేకుండానే ఈ అమ్మాయి బుకాయిస్తోంది అన్న నిర్ణయానికొచ్చేశాడు. దాంతో అతనికి ఆ అమ్మాయి మీద ఎక్కడలేని కోపం వచ్చేసింది. ‘ఇంత చిన్నపిల్ల తనను మోసం చేయలని చూస్తుందా?’

‘ఏమ్మా కనపడిందా?’ గొంతులో కటుత్వం తొంగి చూసింది. ఆ అమ్మాయి ముఖం పాలిపోయింది. “ఎందుకు కనబడుతుందిలే? అసలుంటేగా? ఈ మధ్య స్టూడెంట్సందరికీ ఇదో ఫ్యాషనైపోయింది? ఆర్టీసీ వాళ్లు వెధవల్లా కనబడుతున్నారు. కాలేజీ స్టూడెంట్లే అనుకున్నా, ఇంత చిన్న పిల్లలు కూడా మొదలు పెట్టారు! ఇంత చిన్న వయసులో ఎట్లాంటి ముదనష్టపు ఆలోచనలో! పాస్ కని ఇంట్లో డబ్బులు తీసుకోవడం, జల్సా చేయడం. పొరపాటున దొరికితే సారీ! అంకుల్ మర్చి పోయాను అంటే పోయె. ఏదయినా చెకింగ్ అయితే మాపని గోవిందా? ఇదిగో తల్లీ చేసిన నిర్వాకం చాలు గాని వచ్చే స్టాపులో బస్సుదిగు.” వెంకట్రావు ధాటికి విస్తుబోయిన పాసింజర్లందరూ తేరుకునేలోగానే ఏదో స్టాపులో బస్ ఆగింది. ఆ అమ్మాయి ఏడుస్తూ దిగిపోయింది.

* * *

“మీరు ఆఅమ్మాయిని దింపేసింది టిక్కిల్ రోడ్డు దగ్గరేనా?” టీ కప్పు అతని చేతికి అందిస్తూ అడిగింది రాజ్యలక్ష్మి.

‘అవుననుకొంటా ఏం?’ అన్నాడు టీకప్పు అందుకొంటూ.

“ఏం ఏమిటి? ఖర్మ! ఆ అమ్మాయే ఈ అమ్మాయి. మాంటిస్సోరీలో ఏడు చదువుతోందట. ఉదయమే ఏదో ప్రైవేటు క్లాసుకని బయలుదేరింది. మధ్యలో ఫ్రెండ్ దగ్గర దిగి ఇద్దరూ కలసి బస్సెక్కారట. పాస్ మర్చిపోయిన మాట నిజమే. మీరేమో అలా నోరు పారేసుకుని దించేశారు. అక్కడ నుంచి చౌదరి పేట వరకు అయిదారు మైళ్లు ఏడ్చుకుంటూ నడిచొచ్చింది. ఇంతా చేసి ఇంటికి వస్తే ఏదో చిరాకులో ఉండి వాళ్లమ్మ నానా మాటలు అందిట. ఇంకేం, అన్నీ కలిసొచ్చాయి. పగలల్లా కనబడకపోతే గదిలో నిద్రపోతోందేమోననుకొన్నారు. మధ్యాహ్నం భోజనానికి లేపుదామని చూస్తే ఒళ్లు చల్లబడి ఉందిట. ఇల్లంతా వెతికితే వాళ్లమ్మగారి నిద్ర మాత్రల సీసా ఖాళీగా ఉందిట”


స్థాణువైన వెంకట్రావు మనసులో ఆలోచన దేవుడికే తెలియాలి. ●



## రాజేంద్రప్రసాద్!

వరుస ఫ్లాప్‌లతో అప్‌సెట్ అయిన హీరో రాజేంద్రప్రసాద్ హిట్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఏం తలపెట్టినా కలసిరావడం లేదు. ‘టక్కరిదొంగ — చక్కని చుక్క’ మీద ఆశలు పెట్టుకుంటే హీరోయిన్ ‘హీరా’ కారణంగా షూటింగ్ సజావుగా జరగటంలేదు. డెబ్బై శాతం వరకూ షూటింగ్ పూర్తయినే ఈ చిత్రానికి హీరోయిన్ సహకరించకపోతే నిర్మాత ఏమైపోతాడు? ఆ విషయం హీరా ఆలోచించి షూటింగ్‌కు డేట్స్ ఇస్తే మంచిది. ఒకవేళ నిర్మాతతో అభిప్రాయ భేదాలుంటే పరిష్కరించుకోవాలి. లేకపోతే ఆమెకే నష్టం. ఈ విషయం హీరా గ్రహిస్తే మంచిది.

ఎస్.ఆర్.ఆర్.



భూమి నుంచి స్వర్గానికి ...

“నా గుఱ్ఱాన్ని బాగా చూసుకోమని మీకు ఇచ్చానే! అది బాగుందా? పరుగెత్తుతోందా?”

“మీ గుర్రం ఎంత వేగంగా పరుగెత్తుతోందంటే, దాన్ని మించిన గుర్రం ప్రపంచంలో ఎక్కడా దొరకదు! నిన్న రాత్రి ఒకే ఒక జంప్‌లో భూమి నుంచి స్వర్గానికి దూకింది!”

చాగాపురం (గద్వాల్)